https://vijayamdaily.com
విజయం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం / ఫిబ్రవరి 20 / 2023
https://vijayamdaily.com





# 'కోరం' విజయ తీరం

- ప్రతి పదిమందిలో 9 మంది కోరంకే మద్దతు
- కనకయ్య గెలుపు ఖాయమంటున్న ఇంటర్నల్ సర్వేలు
- పార్టీ ఏదైనా గెలుపు తనదేనంటూ ప్రకటించిన జడ్పీ ఛైర్మన్
- ఇప్పటికి శ్రీనివాస్ రెడ్డి సేవలను ఉపయోగించుకోవాలని బిఆర్ఎస్‌కు సూచన
- శీనన్న వెంటే చివరి వరకు నిలబడతానని కుండబద్దలు
- విజయంతో తానంతరంగాన్ని ఆవిష్కరించిన కోరం కనకయ్య

5లో..

(తమ్మిశెట్టి, ఇల్లందు-విజయంన్యూస్)

కోరం విజయతీరమని ఇంటర్నల్ చెబుతున్నాయనేది ఇల్లెందు లో వైరల్ అవుతుంది. ఇటీవల కాలంలో కోరం కనకయ్య నియోజకవర్గం విస్తృత పర్యటనలు చేస్తున్నారు.మాజీ ఎంపీ పొంగిలేటి అనుచరున్నని కుండబద్దలు కొట్టి చెప్పాడు.పార్టీ ఏదైనా గెలుపు తనదేనంటూ సుస్పష్టం చేశాడు. బిఆర్ఎస్ శ్రీనివాసరెడ్డిని ఆదరిస్తే ఉమ్మడి జిల్లాలో విజయం ఏకపక్షం అని తెలిపారు. మనిషి కురసైనా మంచి వ్యక్తిత్వం ఉన్న పేరును ఇల్లందు నియోజకవర్గంలో సంపాదించుకున్నాడు. ఈ నేపథ్యంపై విజయం ప్రతినిధితో మాట్లాడుతూ తన అంతరంగాన్నితెలిపారు. ఆయనేమన్నారో..? ప్రత్యేక ఇంటర్వ్యూ.

# కల్లూరులో పర్యటించిన నామా

## ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ నామ

### పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ నామ నాగేశ్వరరావు



(కల్లూరు/సత్తుపల్లి-విజయంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలంలో ఆదివారం నాడు బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలసి మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలో ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయా విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం తో పాటుగా అక్కడే ఉన్న యోగ కేంద్రం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అలానే చారుగుండ్ల వారి ఫంక్షన్ హాల్ గుర్రం శ్రీనివాసరావు మనవరాలు బారశాల కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని కప్పలబంధం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి మృతి చెందిన గుర్రాల లక్ష్మారెడ్డి, లక్కిరెడ్డి రామిరెడ్డి ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబాలను అలానే గూడూరు రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడ నుండి చంద్రుపట్ల గ్రామానికి చేరుకొని గ్రామంలో ఇటీవల మరణించిన ఫైళ్ళ తిరుమలరావు, కోమటి పుల్లయ్య, నెరేళ్ల లక్ష్మణరావు, కాటంనేని నాగయ్య, పాస్టర్ రాయల శ్రీనివాసరావు, కాటంనేని సత్యనారాయణ, వల్లభనేని శ్రీనివాసరావు, గుంజా వీరభద్రం ల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, మండల రైతు బంధు సమితి కన్వీనర్ లక్కినేని రఘు, మండల రైతు సంఘం అధ్యక్షుడు కర్నాటి జై బాబు రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, సర్పంచులు నందిగామ ప్రసాద్, రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, భూక్య మాన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



2లో..

# గుంటిమల్లేశ్వరస్వామి దేవాలయంలో మంత్రి పూజలు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం నగరంలోని గుంటి మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో గ్రామోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శివపార్వతి వార్ల రథంకు కొబ్బరి కాయ కొట్టి హారతితో ప్రారంభించారు. తొలుత ఆలయంలో శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి రథాన్ని ప్రారంభించారు.

# ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలియజేశారు. ,ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయనకు ఉందని, ప్రజలతో ఎప్పుడు మమేకమై అనేక సమస్యలను పరిష్కరించి, మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల తాతా మధుసూదన్ సంతాపం

గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న 72 మృతి పట్ల ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సంతాపం తెలియజేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయనకు ఉందని, ప్రజలతో ఎప్పుడు మమేకమై అనేక సమస్యలను పరిష్కరించి, మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నరు. సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సాయన్న మృతికి నామ సంతాపం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు సాయన్న అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపి, విచారం వ్యక్తంచేశారు. సాయన్న మృతి తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం కంటోన్మెంట్ శాసన సభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాభిమానాన్ని చూరగొన్నారని నామ తెలిపారు. ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని , ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాయన్న మృతి నన్ను ఎంతగానో బాధించిందన్నారు. ఈ సందర్భంగా సాయన్నతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకున్నారు.

## టి.యు.డబ్ల్యు.జె డివిజన్ మహా సభను జయప్రదం చేయండి

### జిల్లా కోశాధికారి తోట కిరణ్

(సత్తుపల్లి-విజయం న్యూస్)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడే టి.యు.డబ్ల్యు.జె టి.జే.ఎఫ్ సత్తుపల్లి డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కోశాధికారి తోట కిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్‌గా జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే ఏకైక యూనియన్ టి.యు.డబ్ల్యు.జె టి.జే.ఎఫ్ మాత్రమే అన్నారు.దేశంలో ఎక్కడ లేనివిధంగా సి.ఎం కెసిఆర్ సహకారంతో రూ.100 కోట్ల జర్నలిస్టుల సంక్షేమ నిధిని సమకూర్చుకోగలిగిన సత్తా కలిగిన నాయకత్వం మీడియా అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణ రూపంలో తమం యూనియన్ కి ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల అంశంలో కూడా రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయి వరకు తమ యూనియన్ అన్ని ప్రయత్నాలు చేస్తోందని వెల్లడించారు. సోమవారం జె కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన డివిజన్ మహా సభకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వబిలిశెట్టి రామరావు, జెమ్ముల రాజేష్ రెడ్డి, బొల్లిపోగొ సురేష్, నల్లంటి మోహన్, రమేష్, బెతి ఆనంద్, పూరెటి శ్రీను, బట్ల శ్రీను, ఆసోత్ వేంకటేశ్వర రావు, మున్ను, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

### విజయవంతంగా ముగిసిన రాయల యువసేన అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### క్రికెట్ పోటీలో గెలుపోందిన వారికి బహుమతులు అందించిన రాయల

(నేలకొండపల్లి/కూసుమంచి-విజయం న్యూస్)

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా రాయల యువసేన అధ్వర్యంలో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల క్రికెట్ పోటీలను ఇటీవలే నిర్వహించగా, అందులో గెలుపొందిన క్రీడాకారులకు పీసీసీ సభ్యుడు, పాలేరు నియోజకవర్గ నాయకులు రాయల నాగేశ్వరరావు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ ఈ సందర్భంగా రాయల యువసేన కమిటీ సభ్యులు రాయల నాగేశ్వరరావుని శాలువా తో ఘనంగా సత్కరించారు. గెలిచిన క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలియజేశారు. బోధలు బండలు నిర్వహించిన ఖమ్మం నల్గొండ సూర్యాపేట జిల్లాలో నుంచి వచ్చిన క్రీడాకారులకు మరియు బహుమతి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు, ఓడిపోయిన క్రీడాకారులకు కూడా అభినందనలు మళ్లీ ప్రయత్నం చేసి గెలవాలని ఇప్పుడు గెలిచిన క్రీడాకారులు



రాబోయే కాలంలో మంచి క్రీడాకారులుగా కావాలని అంతర్జాతీయ ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు ఖమ్మం నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. అందులో భాగంగా ఖమ్మం నగరం 4వ డివిజన్ పాండురంగాపురం ఆలయంలో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నర్రా ఎల్లయ్య, బాల్ సింగ్, చక్రవర్తి ,మంగీలాల్, మంగ్య, జైపాల్, భాగ్య రావు, నాగు తదితరులు ఉన్నారు.



## గుంటిమల్లేశ్వరస్వామి దేవాలయంలో మంత్రి పూజలు





### కోటపాడులో ఘనంగా గ్రామోత్సవం

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామోత్సవం వైభవోపేతంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శివపార్వతి వార్ల పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయంలో శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఉపసర్పంచ్ దారా యుగంధర్

### అండగా నేనున్నా అంటున్న ఎమ్మెల్యే.

(దమ్మపేట విజయం న్యూస్)..

దమ్మపేట నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్న అశ్వరావుపేట శాసనసభ్యులు అభివృద్ధికి మారుపేరు



అని పామాయిల్ రాష్ట్ర రైతు సంఘ డైరెక్టర్ దారా యుగంధర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మల్లారం కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు కాలనీ మహిళలు మరియు యువకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ధార యుగంధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలో చేస్తున్న అభివృద్ధి ఇంతవరకు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏ ఎమ్మెల్యే చేయలేదు అని అన్నారు. సిసి రోడ్లు ఆయన సొంత నిధులతో మంజూరు చేసి గ్రామంలో రహదారుల సమస్యలను పరిష్కరించాడు అని తెలియజేశాడు. ఎన్నో ఏళ్లగా కాలనీలో ఉన్న రహదారుల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు రాబోయే రోజుల్లో అండగా ఉండాలని కోరాడు. ముఖ్యంగా మహిళలు కోరిన వెంటనే సిసి రోడ్లకు నిధులను మంజూరు చేశారని అన్నాడు. అనంతరం కాలనీ మహిళలు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మెచ్చా చిత్రపటాలకు పలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, యార్లగడ్డ బాబు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు ,ఉప సర్పంచ్ ధారా యుగంధర్, పందూరి వీరబాబు, అబ్దుల్ జిన్న, మరియు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చిన రైతు వేదికలు

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ



**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయం న్యూస్)**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పత్రిక సమావేశం..ముజ్జుగూడెం రైతు వేదికలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటు, సంబంధించిన అధికారులు కూడా చూసి చూడనట్టు ఉండటం మంచిది కాదు,రైతు వేధికలు రైతులకు ఉపయోగపడాలి కాని అధికార పార్టీ నాయకులకు కాదు,తక్షణమే అధికారులు స్పందించి,వివరణ ఇవ్వాలని, వారిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోరట్లగూడెం యంపిటీసి రేగురి వాసవి,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కుక్కల హనుమంతరావు, గోళ్ల శ్రీనివాసరావు, సోమన బోయిన వెంకన్న, కొండ ఉపేందర్, భూక్య రవి, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్ , పగిడిమర్రి అజయ్, తోట ధనుష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**(ఖమ్మం-విజయం న్యూస్):**

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ గోల్డ్ సిల్వర్ రిఫనరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు లు పాల్గొని మాట్లాడారు. శత్రువుకు ఎదురుగా నిలబడి ఎన్నో విపత్తులను ఎదుర్కొన మహావీరుడు, ధైర్యశాలి మన ఛత్రపతి శివాజీ ఓటమి ఎరగని ధీరుడు అని కొనియాడారు. వీరత్వం ఆయన రక్తంలో ఉందని పేర్కొన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ సిల్వర్ అసోసియేషన్ నాయకులు బందు సూర్యం, నాకారికంటి సతీష్ , కె.రాందాస్, ఎం.పాపట్రావు, జీ.శివాజీ, జీ.నారాయణ్, కె.రాజేందర్, డి.అశోక్, జే..చందు, 36వ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ పాల్గొన్నారు.

# ఆరెస్సెస్‌తో జమాతే ఇస్లామీ చర్చలా..?

## ప్రజలకు సమాధానం చెప్పాలి విలేకర్ల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆరెస్సెస్‌తో జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) సమావేశాన్ని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తప్పుబట్టారు. మైనారిటీల తరపున ప్రాతినిథ్యం వహించే హక్కు మీకు ఎవరిచ్చారు? అని ఆయన ప్రశ్నించారు. ఆరెస్సెస్‌తో చర్చలు అవసరమని జేఐహెచ్ చెప్పడం దాని స్వంత కపటత్వాన్ని ప్రతిబింబిస్తున్నదని అన్నారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన ఖమ్మం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మూక హత్యలు, అణగారిన వర్గాల అణచివేత అంశాలపై ఆరెస్సెస్‌తో చర్చల్లో దృష్టి సారించామని జేఐహెచ్ ప్రధాన కార్యదర్శి టి. ఆరీఫ్ అలీ ఇటీవల పేర్కొన్నారు అని, అయితే, ఆరెస్సెస్‌తో ఏం చర్చించారన్నదానిపై మరింత స్పష్టత దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.చర్చల ద్వారా ఆరెస్సెస్‌లో మార్పు వస్తుందన్న జమాతే ఇస్లామీ హింద్ వాదన వింతగా ఉన్నదనీ వివరించారు. ఈ తర్కం.. స్నానంతో చిరుతపై ఉన్న మచ్చలను తొలగించవచ్చన్న రీతిలో ఉన్నదని పేర్కొన్నారు. భారత్‌లోని మైనారిటీలు ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలను తెలియజెప్ప డానికి చర్చలు జరిపామన్న వాదని మరింత వింతగా ఉన్నదని వివరించారు.ఈ చర్చలు దేశంలోని మైనారిటీలకు తోడ్పాటును అందించవని పేర్కొన్నారు. మైనారిటీల రక్షణ అంటే మతస్వేచ్ఛ అనీ, దానికి విఘాతం కలిగిస్తున్నదెవరో తెలియదా? అని ప్రశ్నించారు. ఇలాంటి వారితో (ఆరెస్సెస్) చర్చలు జరిపితే లాకికవాదం, మైనారిటీల రక్షణ ఎలా సాధ్యమవుతుంది? అని వివరించారు. ఈ చర్చలు ఆరెస్సెస్ హిందూత్వ అజెండాకు మద్దతు ఇచ్చినట్టుగా కనిపించిందని నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు భారత్‌లో లౌకిక శక్తులు సంఘ్ పరివార్ అతివాద హిందూత్వ రాజకీయాలపై పోరాటం చేస్తున్నాయనీ, ఇలాంటి తరుణంలో ఇలాంటి చర్యలు ఆరెస్సెస్




అజెండాకు మద్దతునిస్తాయని వివరించారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువలను తొక్కిపెట్టడానికి మతవాదులు ఏకమవు తారనడానికి ఇంత కంటే మించిన రుజువు ఉండదనీ, లౌకిక శక్తులకు ఇది ఒక సవాల్ అని విజయన్ పేర్కొన్నారు. ఈ జమాతే ఇస్లామీ హింద్ చర్యపై పలు ముస్లిం, మైనారిటీ సంఘాలకు చెందిన నాయకుల నుంచి వ్యతిరేకత వచ్చింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, నాయకులు జబ్బర్, భండారు రమేష్, నవీన్ రెడ్డి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# శివక్షేత్రాల్లో నామా ప్రత్యేక పూజలు

## జూలూరుపాడు మండలంలో పర్యటించిన నామ

**(జూలురుపాడు/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలంలో బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ తో కలిసి మండలంలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా గుండెపుడి గ్రామం నందు వైస్ ఎంపీపీ గాదె నిర్మల కుటుంబాన్ని, కాళ్లూరి వెంకటేశ్వర్లు కుమారుడు యతిరాజు కుటుంబాన్ని, గాదే సీతారామయ్య కుమారుడు గాదే సురేష్ కుటుంబాన్ని, వెంగన్నపాలెం గ్రామం నందు భోగిని చిన్నకేశవులు కుటుంబాన్ని వారి ఇళ్లకు వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి చిత్రపటాలకి పూలమాలవేసి




నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ లావుడ్యా సోనీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, కొమ్మిని పాండురంగారావు, పోల్ దాస్ కృష్ణ మూర్తి , రైతు బంధు మండల అధ్యక్షులు యదలపల్లి వీరభద్రం, వైస్ ఎంపీపీ గాదే నిర్మల, స్థానిక సర్పంచ్ బానోత్ నరసింహారావు, వెంగన్నపాలెం సర్పంచ్ గలిగే సావిత్రి, సాయిరాం తండా సర్పంచ్ బాదావత్ రోజా, మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, చౌడం నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు ఎస్కె మైబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు ధర్మ, మోదుగు రామకృష్ణ, యల్లంకి పుల్లయ్య, గాదె కృష్ణయ్య, రామిశెట్టి నాగేశ్వరావు, బొజ్జ తండ సర్పంచ్ లావుడియా కిషన్ లాల్ , చింతల తండా సర్పంచ్ భూక్య రాములు, రోకటి సురేష్, వేల్పుల నరసింహారావు, ఉపసర్పంచ్ దేవరకొండ కిరణ్,మాడుగుల నాగరాజు,ప్రభాకర్, గుమ్మడి వెంకటేశ్వర్లు, పవన్, బాదావత్ బాలాజీ, బాదావత్ లక్ష్మణ్, పోతురాజు నరసింహారావు, నరేందర్, చెంగల నరసింహారావు, సీరంశెట్టి రామారావు, గౌరవ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ తల్లి సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న దయానంద దంపతులు

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

మండలం-కిష్టారం-చెరుకుపల్లి గ్రామాల్లోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయం,సత్తెమ్మ తల్లి ఆలయంలో జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్-డాక్టర్ రాగమయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చెరుకుపల్లి సర్పంచ్ ఇరుప లలిత, కృష్ణారావు,కిష్టారం వైస్ సర్పంచ్ కొలపనేని ధనుంజయరావు, సత్తెమ్మ తల్లి ఆలయ కమిటి చైర్మన్ నరుగుళ్ళ అప్పారావు, సర్పంచ్ బొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,మందపాటి



వెంకటరెడ్డి,జయరాజు,వెచ్చ రాంప్రసాద్,దూరిశెట్టి శ్రీను,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,ఎం.డి కమల్ పాషా,పల్లె రామకృష్ణ,అర్వపల్లి సందీప్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆశీర్వాదం

బేతుపల్లి అంకమ్మ తల్లి ఆలయంలో దండు శ్రీనివాసరావు-సావిత్రి మనుమరాలు చి"ఖాత్విక్ అన్నప్రాసన వేడుకలో చిన్నారిని ఆశీర్వదించిన,డాక్టర్ మట్టా రాగమయి ఈ కార్యక్రమంలో ఎం.డి కమల్ పాషా,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,అర్వపల్లి సందీప్ గౌడ్,విరివాడ అజయ్,యడవల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**ఏన్కూరు, ఫిబ్రవరి 19 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని శివాలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల, మేళ తాళాల, మంగళ వాయిద్యాల నడుమ శివపార్వతుల కళ్యాణాన్ని జరిపారు. బి ఆర్ పురం లోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో కూడా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీను చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతి రెడ్డి దరఖాస్తు అందజేత..

## నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కమీటీ

(నేలకొండపల్లి/కూసుమంచి -విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఫ్లెక్సీ లను చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి మండల స్రవంతి రెడ్డి కి నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తు అందజేశారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాయల నాగేశ్వరరావు ఫ్లెక్సీ లను చించినంత మాత్రాన మీకు ఒరిగేదేమీ లేదు, కాంగ్రెస్ పార్టీ,మరియు రాయల నాగేశ్వరరావు గారు ప్రజల గుండెల్లో ఉన్నారు,రాయల నాగేశ్వరరావుకి పాలేరు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నే కోంతమంది





ఫ్లెక్సీను చింపివేశారు,ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోరట్లగూడెం ఎంపీటీసీ రేపూరి వాసవి,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల అంజని, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగం లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కుక్కల హనుమంతరావు,నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్,నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజామీయ,నేలకొండపల్లి ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి శేఖర్, అనంత సత్యనారాయణ,బోళ్ల శ్రీనివాసరావు, సోమన బోయిన వెంకన్న, భూక్య రవి,కొండ ఉపేందర్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, పగిడిమర్రి అజయ్, తోట ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుని కటాక్షంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## శివపార్వతులను దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

భోలా శంకరుడు పరమేశ్వరుని అత్యంత ప్రీతిపాత్రమైన రోజు మహాశివరాత్రి పర్వదినాన స్వామివారి కటాక్షంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు మండలం, కుంచపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్చక బృందం శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శివపార్వతులను దర్శించుకుని, నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణం అనంతరం స్వామివారిలను దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ప్రజలందరు సుఖ సంతోషాలతో



ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# తారకరత్నకు అశ్రునివాళి

## టీడీపి కార్యాలయంలో తారక రామునికి కన్నీటి వీడ్కోలు

**(ఖమ్మం రఘునాథపాలెం-విజయం న్యూస్)**



నందమూరి తారకరత్న ఆదివారం మృతిపట్ల వారి చిత్రపటానికి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ మనవడుగా తొలి పరిచయంతోనే ఏకకాలంలో 9 సినిమాలకు హీరోగా అర్హత పొంది చరిత్ర సృష్టించిన ఏకైక నటుడు తారకరత్న అని అన్నారు. తన నటనతో ప్రేక్షకుల అభిమానం ఆదరణ పొందిన తారక్ ఇక లేరనే వార్త అభిమానులను శోకసంద్రంలో నింపిందని, రాబోయే రోజుల్లో ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న తారకరత్న, ఏపీలో యువగళం పాదయాత్రలో పాల్గొంటూ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో 23, రోజులుగా నిపుణులైన వైద్యులచే బెంగుళూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడవటాన్ని టీడీపీ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని, మంచి భవిషత్తు ఉన్న వక్తికి ఇలా జరగడం చాలా బాధాకరం అన్నారు, వారి మరణం పార్టీకి తీరని లోటని తారకరత్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, వద్దే0 విజయ్, ప్యారిస్ వెంకన్న, గుండె పిన్ని నాగేశ్వరరావు, ఎర్నం జేమ్స్, తలపనేని జయరాం, చింతనింపు నాగేశ్వరావు, గుడిపుడి నాగేశ్వరరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.



# మొగిలి కన్నమ్మకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**కారేపల్లి ఫిబ్రవరి19 (విజయం న్యూస్):**

కారేపల్లి మండలం చిన్నమడం పల్లి గ్రామ సర్పంచ్ మొగిలి ఆదినారాయణ, పిన్ని మొగిలి కన్నమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి రాంబాబు, ఎంపీటీసీ బానోత్ రమేష్, సర్పంచ్ లు బాణోత్ కుమార్, గుగులోత్ సక్రు, ఎట్టి రజిని రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు రుప్లా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 25వ డివిజన్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**(ఖమ్మం-విజయం న్యూస్):**

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా 25వ డివిజన్ రిక్క బజార్ అమ్మ భవాని మందిరంలో ఖమ్మం పట్టణ భావసార్ క్షత్రియ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ – వెంకట్ దంపతులు పాల్గొని మహారాజ్ శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి కొనియాడారు. ఆయన చిన్ననాటి నుండి దేశం మీద గౌరవం మరియు దేవుని మీద భక్తి పెంచుకున్నాడని ఆయన చేసినా సాహసాలు మరవలేనివి అని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ భావసార్ క్షత్రియ మండలి అధ్యక్షులు గేజే శ్రీనివాస్, గుజ్జరు శ్రీనివాస్, సారం గఫ్ఫాని, గుజే వీరన్న, గుజ్జరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు .



# ఏన్కూర్‌లో చత్రపతి శివాజీ జయంతి

**ఏన్కూరు, ఫిబ్రవరి 19 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లో ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని జరిపారు. శివాజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ గొప్పతనాన్ని వివరించారు. మొగల్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన మహా వీరుడు శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మోరబోయిన కృష్ణ, రెంటపల్లి నారాయణ, వేల్పుల బిక్షం, అప్పారావు, శ్రీనివాస్, దర్గయ్య, కన్నయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరం' విజయతీరం



**విజయం: రానున్న ఎన్నికల్లో మీ వ్యూహం ఏంటి?**

కోరం: నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు దూరంగా ఉంటున్న ఆ ప్రజలతో మమేకవడానికి మరొక అవకాశం కావాలని కోరుకుంటున్నాను.

**విజయం: సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండగా మీకు టికెట్ వస్తుందని ఎలా భావిస్తున్నారు?**

కోరం: నియోజవర్గ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో కొందరికి చేయాల్సిన పనులు చేయలేదు. వారి రుణం తీర్చుకునేందుకే మరోసారి బరిలో నిలబడతా.

**విజయం: గెలుపు ఖాయమని ఎలా భావిస్తున్నారు?**

కోరం: .నాకున్న ఇంటర్నల్ సర్వేలు ఆధారంగా గెలుపు తనదేనని భావిస్తున్నా.అదేవిధంగా శీను అన్న ఆశీస్సులు అభిమానులతో ప్రతిచోట సమావేశం అవుతున్న.ఈ సందర్భంగా వారి నుంచి వచ్చిన సర్వే ఇది.

**విజయం: పార్టీని దికరిస్తే పరిణామాలు ఏమైనా ఎదురవుతాయా?**

కోరం: పార్టీని దింకరించలేదు ఎప్పుడు పార్టీని విమర్శించలేదు .కేసీఆర్ నాయకత్వం మీద ప్రజల్లో నమ్మకం ఉంది కానీ ప్రజల ఆత్మ అభిమానాల



గురించి పార్టీ ఆలోచించాలి.

**విజయం: పార్టీ ఏమైనా చర్యలు చేపడితే?**

కోరం: పార్టీ అన్ని విధాలుగా ఆలోచిస్తానని నా మనవి. ఎందుకంటే ప్రజల్లో ఏ వ్యక్తికి అనుకూలంగా ఉంటుందో ఆ వ్యక్తిని గమనిస్తారని ఆలోచిస్తున్నా.

**విజయం: మీరు ఓడిన పార్టీ మీకు జడ్పీ చైర్మన్ ఇచ్చిందని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఏమంటారు?**

కోరం: దీనిపై స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సి ఉంది.2014లో కాంగ్రెస్ నుంచి గెలిచే టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ తనను పార్టీలోకి టీఆర్ఎస్ ఆహ్వానించింది.ఆహ్వానం మేరకే తన పుట్టింటి పార్టీని వదిలేసి టిఆర్ఎస్ చేరే.తనకు పదవులను పట్ల వేరే వాళ్ళు విమర్శించడం సరికాదు.ఆహ్వానించకున్నా వెళ్లిన వాళ్ల పరిస్థితి ఏంటి?

**విజయం: గతంలో మీరు అభివృద్ధి సాధించిందేమిటి?**

కోరం: తన హయాంలోనే 1600 కోట్లు ఇల్లందు నియోజకవర్గ వచ్చాయన్నారు.ప్రస్తుతం ఇల్లందులో పూర్తికావస్తున్న ప్రతి పని తన హయాంలో జరిగిందన్నారు.రేపు గెలిచేది నేనే అభివృద్ధి చేసేది నేనే అన్నారు.

**విజయం: పొంగిలేటితో మీకు ఉన్న అనుబంధం?**




కోరం: మంచి వ్యక్తి నిరుపేదలను ఆదుకునే తత్వం.మంచి గుణగణాలు ఉన్న వ్యక్తి.అందరితో చనగ ఉండే వ్యక్తిత్వం.అందుకనే ఆయన వెంట ఉన్న స్నేహం ఒకసారి చేస్తే ప్రాణం పోయినా వదిలిపెట్టను. అలానే నేను శీనన్నను కూడా వదిలేది లేదన్నారు. రాబోయేది శీనన్న రాజ్యమేనని కచ్చితంగా అందరం గెలిచి ప్రభుత్వ ఏర్పాటుకు కీలకపాత్ర పోషిస్తామని అన్నారు.

# వైభవంగా శివపార్వతుల ఊరేగింపు

### కూసుమంచి శివాలయంలో ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే
### జీళ్ళచెరువులో గ్రామసేవ



(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి శివాలయం(శ్రీగణపేశ్వరాలయం)లో నవదంపతులు శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం వైభోపేతంగా జరిగింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం నుంచి ఆదివారం వరకు కూసుమంచి శివాలయంలో ప్రత్యేకంగా జాతర కార్యక్రమం జరిగింది. శుక్రవారం నుంచి ఆదివారం రాత్రి వరకు ప్రత్యేకాభిషేకాలు, పూజలు జరగాయి. అనంతరం రాత్రి 11గంటలకు శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా స్వామివారి ఉత్సవ విగ్రహాలతో కూసుమంచి శ్రీశ్రీశ్రీ గణపేశ్వర ఆలయం శివాలయం నుంచి స్వామి వారి రథం ఊరేగింపు జరిగింది. చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి, పాలకవర్గ సభ్యులతో పాటు సర్పంచ్ చెన్నా మోహన్ రావు, దేవాలయ ఈవో శ్రీకాంత్



ఆధ్వర్యంలో రంగ రంగ వైభోగంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ హాజరై రథం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపు కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. నవ దంపతులు శివపార్వతులకు ప్రజలందరు తమ ఇండ్ల వద్ద జలాభిషేకం చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. భక్తమండలి ఆధ్వర్యంలో కోలాటం వేస్తూ వీధుల్లో శివనామస్మరణ చేశారు.

**జీళ్ళచెరువులో**

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం అనంతరం ఆదివారం ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు కార్యక్రమం జరిగింది. కోలాట బృందాల కోలాటమేస్తూ సందడి చేశారు. చిన్నారులు కోలాటంలో పాల్గొన్నారు. ఇంటింటికి ప్రజలు స్వామివారికి జలాభిషేకాలు చేస్తూ పూజలు చేశారు.

# ప్రజల సేవకు జీవితం అంకితం చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చ

### మల్లారం కాలనీ రహదారికి విద్యుత్ వెలుగులు.



**(దమ్మపేట విజయం న్యూస్:)**

మండల కేంద్రంలోని మల్లారం కాలనీకి వెళ్లే రహదారిలో స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ దీపాలు వెలిగే అవకాశం లేకుండా పోయింది, చీకటిలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం శనివారం పందురి వీరబాబు, మల్లారం కాలనీ వాసులు తమ సమస్యను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లారు. వారి ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తానని, మీకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే తెలియజేయాలని అండగా ఉంటాన్నన్నాడు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాలతో విద్యుత్ అధికారులు ఆదివారం కరెంటు స్తంభాలకు సంబంధించిన సర్వేను నిర్వహించారు. ఈ సర్వేను, ఉప సర్పంచ్ ధారా యుగంధర్ రావు, అబ్దుల్ జిన్నా, పందురి వీరబాబు, విద్యుత్ శాఖ అధికారులతో పరిశీలించారు.